అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
బుధవారం 07 జూన్ 2023

రామాలయంలో జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు

జన్నారం : బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు జాన్సన్ నాయక్ మంగళవారం మండల కేంద్రంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ పూజారులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆయన పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తేవడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ యువసేన నాయకులు ఫజల్‌ఖాన్, సంతోష్, ప్రశాంత్, శ్రీనివాస్, వెంకటేష్, ముత్యం, భాస్కర్ పాల్గొన్నారు.



మీ సేవ యజమానికి ఉత్తమ పురస్కారం

జైనూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని మీ సేవ యజమాని సయ్యద్ ముబారక్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాల నుండి మీ సేవ ద్వారా 26 గ్రామపంచాయతీ ప్రజలకు ఆధార్ కార్డు నమోదు తదితర సేవలందిస్తున్నారు. ఆయన సేవలకుగాను ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 15 మండలాలలో ఆధార్ నమోదులో అందరి కంటే ఎక్కువ శాతం ఆధార్ నమోదు చేసినందుకు ఉత్తమ పురస్కారం కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న సయ్యద్ ముబారక్‌కు పలువురు అభినందనలు తెలిపారు.



జీతం రాకపాయె..ప్రభుత్వం గుర్తించకపాయె..!!

- త్రిశంకు స్వర్గంలో అతిథి అధ్యాపకులు
- భారంగా కుటుంబ పోషణ
- కళాశాలలు ప్రారంభమైనా రెన్యువల్ ఉత్తర్వులివ్వని ప్రభుత్వం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ రంగంలో పనిచేస్తే ఎప్పుడో ఒకసారి గుర్తింపు లభించకపోతుందా? ఉద్యోగ భద్రత కలగకపోతుందా? అనే ఆశతో ప్రతి ఒక్కరు ఉంటారు. ఇదే స్థితిలో కాంట్రాక్టు లెక్చరర్ల వ్యవస్థ 2001లో ప్రారంభమై ప్రస్తుతం రెగ్యులర్‌కు దారి తీసింది. అయితే ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను అతిథి అధ్యాపకుల పేరుతో 2014 నుండి ప్రభుత్వం ఏసంవత్సరానికి ఆ సంవత్సరం భర్తీ చేస్తూ విద్యా సంవత్సరాలు కొనసాగిస్తోంది. గత సంవత్సర జీతాలు చెల్లించకపోగా ప్రస్తుత సంవత్సరం ఇంకా రెన్యువల్ చేయకపోవడంతో అతిథి అధ్యాపకుల పరిస్థితి త్రిశంకు స్వర్గంలా మారింది. పది సంవత్సరాల నుండి ఇదే వ్యవస్థలు పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న అతిథి అధ్యాపకులపై ప్రత్యేక కథనం..



పెండింగ్ జీతాలు చెల్లించి రెన్యూవల్ ఉత్తర్వులివ్వాలి : శ్రీనివాస్, అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షుడు



ప్రభుత్వం నుంచి గత సంవత్సరంలో ఉన్న ఐదున్నర నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి. కుటుంబాన్ని పోషించడం రోజురోజుకూ భారంగా మారుతోంది. మానవతా దృక్పథంతో ఆలోచించి పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు ప్రస్తుత సంవత్సరం కొనసాగింపు ఉత్తర్వులివ్వాలి.

ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే తీసుకుంటాం : శ్రీధర్ సుమన్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి



ప్రభుత్వం నుంచి అతిథి అధ్యాపకులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు రాలేదు. అవి రాగానే తిరిగి వారిని కొనసాగిస్తాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు భర్తీ ప్రక్రియ చేపడతాం. ఆర్థిక శాఖ నుండి బడ్జెట్ విడుదల కాగానే జీతాలు చెల్లిస్తాం.

గత విద్యా సంవత్సరంలో పనిచేసిన అతిథి అధ్యాపకులకు ఐదున్నర నెలల జీతం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదు. పైగా ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నప్పటికీ కనీసం రెన్యువల్ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రతి సంవత్సరం ఇంటర్ విద్య వ్యవస్థలో ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తున్నప్పటికీ ప్రభుత్వం గుర్తించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో 186 మంది ఎదురుచూపు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 46 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 186 మంది అతిథి అధ్యాపకులు పది సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వీరిలో మంచిర్యాలలో 10 కళాశాలలో 54 మంది, కుమురం భీం జిల్లాలో 11 కళాశాలలో 40 మంది, నిర్మల్‌లో 12 కళాశాలలో 39 మంది, ఆదిలాబాద్‌లో 13 కళాశాలలో 53 మంది పని చేస్తున్నారు. వీరంతా ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే రెన్యూవల్ ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నారు.

భారంగా కుటుంబ పోషణ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక మంది అతిథి అధ్యాపకులు రెన్యువల్ ఉత్తర్వులు రాకపోవడం, గత సంవత్సర జీతాలు చెల్లించకపోవడంతో పోషణ భారంగా మారి కూలీలుగా మారారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అనేక మంది చేను పనులకు వెళుతుండగా, కొంతమంది ఉపాధి హామీ పనులు చేస్తున్నారు.

గొర్రెల పెంపకదారుల సహకార సంఘం
జిల్లా చైర్మన్‌గా కొమ్ము అశోక్ యాదవ్



నవతెలంగాణ-భీమారం

గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా చైర్మన్‌గా కొమ్ము అశోక్ యాదవ్ నియమితులయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గొల్లకురుమల కృతజ్ఞత సభలో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ నియామక పత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 65 సహకార సఘాల ఏర్పాటుకు కృషి చేసిన అశోక్ యాదవ్ ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్తూ అవగాహన కల్పించినందుకు గుర్తించిన సుమన్ జిల్లా చైర్మన్‌గా అశోక్‌ను నియమించారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు యాదవ సంక్షేమానికి అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు.

సమ్మర్ క్యాంపు విజయవంతం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలో 40రోజులుగా అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ సహయార్థంతో అల్ఫాన్సా కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు మంగళవారంతో ముగిసింగి. ముగింపు వేడుకలలో శిక్షణ పొందుతున్న చిన్నారులు కరాటే, మార్షల్ ఆర్ట్స్, జుంబా డ్యాన్స్, వెస్టన్ ఫోక్ డాన్స్, సూర్య నమస్కారం వంటి కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపు కోచ్‌లు గీతాదేవి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 40 రోజుల కిందట ప్రారంభించిన సమ్మర్ క్యాంపును విజయవంతం చేయడం చాలా సంతోషంగా ఉందని, కోచింగ్ తీసుకున్న ప్రతి ఒక్కరు వారి స్కిల్స్‌ని ప్రదర్శించారని తెలిపారు. పిల్లలు చదువుతో పాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్, మెడిటేషన్, మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి నిష్ణాతులైన కోచ్‌లను నియమించి ఈ శిక్షణ ఇచ్చామని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన 60 మంది పిల్లలకు, మాస్టర్లకు షీల్డ్స్, మెడల్స్, మెమెంటోలు, సర్టిఫికెట్స్, కళావేదిక 24/7 ఐఎస్ఓ సర్టిఫికెట్ బహుకరించారు. కార్యక్రమంలో అల్ఫాన్స కాన్వెంట్ హైస్కూల్ సిస్టర్ బ్లేస్సి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, యోగా గురువు శ్రీనివాస్‌రెడ్డి, షిరిడి సాయిబాబా నాట్య కళామండలి మాలకొండయ్య, బోర్ల పవన్ డోలాక్, చుంచు గురువయ్య (బుల్‌బుల్ సితార సింగర్), ఈవెంట్ ఆర్గనైజర్ ఎరవెల్లి మెర్సీరాణి శ్రీనివాస్, మాస్టర్ వెంకటేశ్వర్లు, మాస్టర్ గీతాదేవి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీతో ఆర్థిక పరిపుష్టి సాధించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గొర్రెల పంపిణీతో యాదవులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని జడ్పీటీసి అరిగెల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడ, గొల్లగూడ, అంకుసాపూర్‌కు చెందిన 12 మంది చొప్పున లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల యూనిట్స్ మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల ఆర్థిక పరిపుష్టి కోసం ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపడుతుందన్నారు. దీన్ని సద్వినియోగపర్చుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాదవుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ సురేష్, మండల పశువైద్య అధికారి డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా మైనారిటీ శాఖ అధికారి మహమ్మద్ రబ్బానీ, నాయకులు గోపాల్ నాయక్, రైతులు హరికృష్ణ, రాజయ్య, తిరుపతి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మూడేండ్లు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి

జన్నారం : మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, రమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-3లో బడిబాట అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీలో అందిస్తున్న సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇందన్‌పెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1,3లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, కవిత ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం బడిబాట కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

మున్సిపల్ అద్దె గదుల వేలం వాయిదా

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో నూతనంగా నిర్మించిన తొమ్మిది గదులకు మంగళవారం నిర్వహించాల్సిన బహిరంగ వేలం వాయిదా వేసినట్లు కమిషనర్ అంజయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ గదులకు తక్కువగా దరఖాస్తులు వచ్చిన కారణంగా ఈ వేలాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. ఎస్టీకి కేటాయించిన గదికి దరఖాస్తులు రాకపోవడం, మిగిలిన గదులకు తక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన కారణంగా దీన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ నెల 22 సాయంత్రం ఐదు గంటల వరకు తిరిగి దరఖాస్తులు స్వీకరిస్తామని, 23న మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రంలో వసూళ్ల దందా



నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని ఆలుగామ పీఏసీఎస్ ఆధ్వర్యంలోని వరి కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు వసూళ్లకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్ర నిర్వాహకులు రైతులకు ఒక మాట, అధికారులు ఒక మాట చెప్పి రైతుల దగ్గర అడ్డగోలు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లారీల కొరత ఉందని, కిరాయి అదనంగా రూ.5000 ఇస్తేనే వస్తున్నాయని చెబుతూ రైతుల దగ్గర వసూళ్లకు పాల్పడుతున్నారు. బస్తా తూకం, కుట్టు వేస్తే క్వింటాల్‌కు రూ.35 ఉండగా రూ.75 వసూలు చేస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. ఇలా అందరి ముందే వసూలు చేస్తున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదు. మండల స్థాయి అధికారే సెంటర్ నిర్వాహకునికి లారీకి రూ.5000, క్వింటాల్‌కు రూ.70 హమాలీ తీసుకోవాలని చెప్పినట్టు రైతుల్లో ప్రచారం జరుగుతోంది. ఇలా చేస్తే తనను సదరు అధికారి మెచ్చుకుంటున్నాడని, తప్పకుండా లారీకి రూ.5000, హమాలీ చార్జీ రూ.70 ఇవ్వాలని కేంద్ర నిర్వాహకుడు చెబుతున్నట్టు రైతులు పేర్కొంటున్నారు. అలాగే బార్దన్(వడ్ల ఖాళీ సంచి)కి కిరాయి అవుతుందని, ఒక్కో సంచికి రూ.2 చొప్పున రైతుల దగ్గర వసూలు చేస్తున్నారు. అలాగే సంచులు తీసుకున్నప్పుడు అదనంగా సంచికి రూ.2చొప్పున నిర్వాహకునికి డిపాజిట్ చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి అమ్మకానికి ధాన్యం తెస్తే ఇక్కడా దోపిడీ తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. ఇదంతా తెలిసీ అధికారులు స్పందించకపోవడం వెనుక అంతర్యమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం : సునీల్ కుమార్ దేశ్‌పాండే, తహసీల్దార్

రైతులు ఎవరూ సెంటర్ నిర్వాహకునికి అధికంగా డబ్బులు ఇవ్వొద్దు. ప్రభుత్వమే ప్రతి గింజా కొంటుంది. ఏ సెంటర్ నిర్వాహకునికి రైతుల వద్ద డబ్బులు అదనంగా తీసువాలని చెప్పలేదు. అలా వసూళ్లకు పాల్పడితే వెంటనే సెంటర్ నిర్వాహకునిపై చర్యలు తీసుకుంటాం. బస్తా బరువు 40కిలోల కంటే ఒక గింజ కూడా ఎక్కువ వేయకూడదు. అవినీతికి పాల్పడితే చట్టపరంగా సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.

గ్రూప్-1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 11న నిర్వహించే గ్రూప్-1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాజేశం అధికారులను ఆదేశించారు. గ్రూప్-1 పరీక్షకు సంబంధించి జిల్లా అధికారులతో సమీక్షించారు. పరీక్ష కేంద్రాలను అన్ని విధాల సిద్ధం చేయాలన్నారు. కేంద్రాల్లో అవసరమైన తాగునీటి వసతి కల్పించాలని, విద్యుత్ సౌకర్యంతో పాటు అవసరమైన ఇతర అన్ని రకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 10 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 10.30 గంటలకు పరీక్ష ప్రారంభమై 1గంటకు పూర్తవుతుందని తెలిపారు. అభ్యర్థులను ఎనిమిది గంటల నుండి సెంటర్ లోపలికి పంపించాలని సూచించారు. సెంటర్‌లో సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలకు ముందస్తుగా అభ్యర్థులు చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో రాజేశ్వర్, డిఇఓ అశోక్, డిఎస్పి శ్రీనివాస్, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెరువు పండుగను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా చెరువుల పండుగలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజేశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నాగమ్మ చెరువు(మినీ ట్యాంక్ బాండ్) కట్ట వద్ద ఈ నెల 8న ప్రభుత్వం నిర్వహించబోయే బోనాల పండుగ, బతుకమ్మ సంబరాలు జరగనున్న నేపథ్యంలో ప్రజలందరూ సకాలంలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈయన వెంట ఈఓ కృష్ణమూర్తి, ఏపిఎం దుర్గయ్య, వార్డు సభ్యులు ఇప్తత్ హుస్సేన్ ఉన్నారు.



250 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి ప్రాంతంలో నివాసముంటున్న 250 మందికి మంగళవారం పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో సుదీర్ఘంగా నివాసముంటున్న వారికి సీఎం కెసిఆర్ చొరవతో అందరికీ పట్టాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే మొదటగా రాష్ట్రం ఉందని తెలిపారు. 9న సమీకృత కలెక్టర్ భవన ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సభకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి స్వాగతం పలకాలని కోరారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజల్ని కోరారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య, పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ లోకల్ ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆటో స్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ లోకల్ ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని యూనియన్ నాయకులను అభినందించారు. యువత సేవ కార్యక్రమాలు చేసే తత్వం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ ఛైర్మన్ ఎండీ అహ్మద్, లోకల్ ఆటో స్టాండ్ యూనియన్ అధ్యక్షుడు అస్లాంఖాన్, ప్రధాన కార్యదర్శి రంజిత్, ఉపాధ్యక్షుడు జి ప్రవీణ్, సహాయ కార్యదర్శి సలీం, కోశాధికారి అబ్బూ, యూనియన్ నాయకులు ముజ్జు, అసద్, సాజీద్, ముఖమిల్, నజీర్, ముఫీత్, ఇర్షాద్, షఫీక్, సమీర్, జుబేర్ పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాలు జరిపే నైతిక హక్కు ప్రభుత్వానికి లేదు

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

దశాబ్ది ఉత్సవాలను జరిపే నైతిక హక్కు ప్రభుత్వానికి లేదని, ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వథా చేస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎం గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని ప్రభుత్వం వృథా చేస్తోందన్నారు. విభాగాల వారీగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా 150 కోట్లు ఉత్సవాల పేరట ఖర్చు చేయడం దారుణమన్నారు. ఎస్సీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వాలను ప్రశ్నించే విధంగా రానున్న మూడు నెలల్లో వివిధ రకాల ఉద్యమాలు చేయడానికి నిర్ణయించినట్లు వివరించారు. జూన్ నెలలో అనాథలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి, జూలై నెలలో ఎస్సీల వర్గీకరణ సాధన కోసం, ఆగస్టులో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. అనాథలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వికలాంగులకు ఇచ్చే పెన్షన్ రూ.3016 నుండి రూ.6000కు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణ కోసం జూలై నెలలో చలో హైదరాబాద్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుండి పెద్ద ఎత్తున మాదిగలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్, ఉమ్మడి జిల్లా నాయకులు బ్రహ్మయ్య, స్వామి, నందకుమార్, ఊశన్న, రమేష్, నాగరాజు, సాగర్, మహేష్, సమ్మయ్య, అశోక్ పాల్గొన్నారు.

నెల రోజుల కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రధాని నరేంద్రమోడీ మోడీ 9 ఏళ్ల పాలనలో దేశ ప్రతిష్ట అగ్రస్థానానికి చేరుకుందని, ఈ తరుణంలో నెల రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను కార్యకర్తలు విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం కాగజ్‌నగర్‌లో మోర్చాల సంయుక్త సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని ప్రవేశపెట్టిన పథకాలు, నిర్ణయాలు ప్రజల మన్ననలు పొందాయన అన్నారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలు, కరోనా సమయంలో టీకాలు, 370 ఆధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వం సవరణ చట్టం లాంటి విధానాలను అమలు చేసిన ఘనత మోడీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, చర్ల మురళి, ఉపాధ్యక్షులు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, తాలూకా కన్వీనర్లు వీరభద్రచారి, సొల్లు లక్ష్మి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, మాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-కాసిపేట

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ రొడ్డ లక్ష్మీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికను వివరించారు. ఈ సందర్భంగా సభ్యులు అధికారులు గైర్హాజరుపై ప్రశ్నించారు. అధికారులు పూర్తి స్థాయిలో మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం లేదని మండి పడ్డారు. దీంతో గైర్హాజరు అధికారులపై చర్యలకు తీర్మానించారు. దీంతో పాటు ఆయా సమస్యలపై సభ్యులు ప్రశ్నించగా అధికారులు సమాధానాలిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు, డిప్యూటేషన్‌పై ఇతర చోట పని చేస్తుండడంతో వారిని వెనక్కి తీసుకురావాలని లేదా కొత్త వారిని నియమించాలని నివేదించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు. ఎంపీడీవో ఎంఏ అలీం, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీటీసీలు అక్కెపల్లి లక్ష్మీ, చంద్రమౌళి, సర్పంచులు రాంటెంకి శ్రీనివాస్, అజ్మీర తిరుపతి, సంపత్ నాయక్, వేముల కృష్ణ, అప్పని స్వరూప, కోఆప్షన్ సిరాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మందమర్రి

9న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని టీబీజీకెఎస్ పిట్ కార్యదర్శి కొండల్‌రావు అన్నారు. సంఘం ఏరియా ఉపాధ్యక్షులు మేడిపెల్లి సంపత్, కేంద్ర ఉపాధ్యక్షులు బడికల సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అన్ని సెక్షన్‌లలోని కార్మికులని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 9న సీఎం కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా డివైజీఎం నర్సింహారాజుతో మాట్లాడుతూ మిషన్ షాపులో షేపింగ్ మిషన్ దగ్గర సిమెంట్ రేకులు పగిలినందువల్ల కొత్తవి వేయాలని అడగడంతో ఆయన సానుకూలంగా స్పందించారు.

కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-నార్నూర్



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడిబాట కార్యక్రమం ఉమ్మడి మండలంలోని పలు పాఠశాలలో కొనసాగుతోంది. బడిబాటలో భాగంగా మంగళవారం పాట్నాపూర్, నాగల్‌కొండ, తాడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింట తిరుగుతూ విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. ప్రచారం చేస్తూ ప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాజేందర్, గణపతి, గోపాల్, సంతోష్ ఉన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం: ఎంపీపీ

నవతెలంగాణ-ఉట్నూర్

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తామని ఎంపీపీ పంద్రా జైవంత్ రావ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముసల్ పహాడ్, బాబాపూర్, ఓల్వాడి, తాండ్ర గ్రామాల్లో ఎంపీపీ పర్యటించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎంపీపీ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ తొడసం దేవ్ రావు, ఉపసర్పంచ్ మనోహర్, తాండ్ర ఉపసర్పంచ్ పెందూర్ బలవంత్ రావ్, గ్రామస్తులు దేవ్‌రావు పటేల్, దీలిప్, సుదర్శన్, జంగు ఉన్నారు.



ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో నేరాలు తగ్గుముఖం : కలెక్టర్

- పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ
- హాజరైన ఎమ్మెల్యేలు, ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే సురక్ష దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. పట్టణంలోని స్థానిక ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, రాథోడ్ బాపూరావు, జిల్లా ఎస్పీడీ ఉదయ్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా సురక్ష ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా పోలీసులకు సంబంధించిన వర్టికల్స్ 100 డయల్, బ్లూ కోర్ట్, పెట్రోకార్, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, రిసెప్షన్, ఫ్యామిలీ కౌన్సిలింగ్, సీసీ టీఎన్ఎస్, సైబర్ క్రైమ్, కమాండ్ కంట్రోల్ సెంటర్, షీటీం, కమ్యూనిటీ పోలీసింగ్, ట్రాఫిక్, అనే అంశాలతో కూడిన శకటాలను పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా తిప్పి ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బంది నిర్వహించే విధులును అర్థమయ్యేలా శకటాల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు కేటాయించబడిన 100 ద్విచక్ర వాహనాలు, 35 బొలెరో వాహనాలు, 20 ఇన్నోవా వాహనాలు పాల్గొని మొత్తం 270 వాహనాలతో సురక్ష ర్యాలీని పట్టణంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టడానికి ముఖ్య కారణం పోలీసులు అవలంబిస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ముఖ్య కారణమని తెలిపారు. దేశంలోనే తెలంగాణ పోలీసులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి, ప్రజలకు చేరువచేసేలా ప్రభుత్వం వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతుందని తెలియజేశారు. రాష్ట్ర పోలీసులకు ప్రభుత్వం నూతన భవనాలను నిర్మించి, నూతన వాహనాలను కేటాయించడం జరిగిందని తెలియజేశారు. సంఘవిద్రోహశక్తులతో నిరంతరం పోరాడే పోలీసులకు ఇటువంటి అభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. దేశంలోనే ఇతర రాష్ట్రాల పోలీసులతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసుల పనితీరు, గుర్తింపు ప్రత్యేకమైనదని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ తర్వాత తెలంగాణ పోలీసుల్లో పెను



మార్పులు సంభవించాయని అన్నారు. పోలీసులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, ప్రజల రక్షణలో ప్రభుత్వం ముందుంటుందని అనేక రకాల నూతన పోలీస్ స్టేషన్‌లో కమిషనరేట్లు ఏర్పాటుచేసి పోలీసు వ్యవస్థను పటిష్టం చేసిందని తెలిపారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండటానికి పోలీసులు చేసే కృషి గొప్పదని కొనియాడారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు మాట్లాడుతూ తెలంగాణ పోలీసుల పనితీరు దేశంలోని ప్రత్యేకమైనదని తెలంగాణ పోలీసులకు దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. జిల్లా ప్రజలకు పోలీసుల ద్వారా అందించే సౌకర్యం తెలియజేయడానికి సురక్ష ర్యాలీ ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రోగులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు భూక్యా జాన్సన్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం జాన్సన్ యువసేన సభ్యులు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లను, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. నిరుపేదల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో ముస్లిం మదర్సా పిల్లలతో సరదాగా ముచ్చటించారు. జన్మదిన వేడుకలు జరిపి, పిల్లలకు స్వీట్ తినిపించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాన్సన్ యువసేన నాయకులు అహ్మద్ బిన్ మొహమ్మద్, సయ్యద్ కౌసర్, రాజేశ్వర్‌గౌడ్, దామెర్ల కృష్ణ, జాహెద్ ఖాన్, సల్మాన్, శబోద్దీన్, తైసిన్ పాల్గొన్నారు.

జిలుగు విత్తనాల పంపిణీ



నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలో ప్యాక్స్ సెంటర్ వద్ద రైతులకు సబ్సిడీ జిలుగు విత్తనాలను ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉంటున్నాయని అన్నారు. గత పాలకుల పరిపాలనలో రైతులు అష్టకష్టాలు పడేవారు అన్నారు. భూసారవంతానికి జిలుగు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కడెం మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే జోగు రామన్న తన పదవికి రాజీనామా చేయాలని, నియోజకవర్గంలో పాలించే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని భగత్‌సింగ్ నగర్ కాలనిలో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి వివరిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గురించి వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న విఫలమయ్యారని అన్నారు. కాలనీ ఏర్పడి ఏండ్లు గడుస్తున్న సరైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంజీవరెడ్డి, నాయకులు నగేష్, శ్రీధర్ నాయకులు పాల్గొన్నారు.

మండలంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పర్యటన

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలో నిర్మల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వడ్యాల గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలించారు. ఉపాధి కూలీలతో ముచ్చటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ పండుగ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యం రెడ్డి, ఎంపీటీసీలు రాజేశ్వర్, నర్సారెడ్డి, నాయకులు పోశెట్టి, గోవర్ధన్, రాంరెడ్డి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సుదర్శన్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

నవతెలంగాణ-ఖానాపూర్

కటకం సుదర్శన్(ఆనంద్) మరణం ప్రజాఉద్యమాలకు తీరనిలోటని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షులు నందిరామయ్య అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ (మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ పొలిట్‌బ్యూరో సభ్యులు కటకం సుదర్శన్ సింగరేణి కార్మిక కుటుంబం నుంచి కార్మిక నాయకుడిగా ఎదిగి, భారత విప్లవోద్యమానికి అంకితమై చివరి శ్వాస దాకా పని చేశారని అన్నారు. ఆదివాసులు, పీడితులు, కార్మికులు, రైతుల కోసం ఎన్నో పోరాటాలు నిర్మించాడని, 1975 నుంచి 5 దశాబ్దాలు తన విప్లవ జీవితంలో, దండకారణ్యంలో అజ్ఞాత వీరుడిగా నిలిచాడని అన్నారు.కటకం సుదర్శన్‌కు సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కమిటీ పక్షాన విప్లవ జోహార్లు తెలుపుతూ ఆయన సహచరులకు, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-నిర్మల్

ధాన్యం కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, జిల్లా బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్‌ను మంగళవారం ముట్టడి చేశారు. కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు ఆపడంతో కొంత ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. అనంతరం కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు చేస్తామని, సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో ధర్నాలో హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్, వారం రోజుల దాటిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో మరో వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ కలెక్టర్ రాంబాబు హామీ ఇచ్చారు. మరో వారం రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయకుంటే 25 వేల మందితో నిర్మల్ అష్టదిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఆదివాసుల సంక్షేమానికి అండగా తెలంగాణ ప్రభుత్వం



నవతెలంగాణ-సిరికొండ

ఆదివాసుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మంగళవారం మండలంలోని సొన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దోబిగూడ గ్రామంలో ఆదివాసుల కోరిక మేరకు సవారి బంగ్లా నిర్మాణానికి భూమిపూజ చేశారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేస్తోందని అన్నారు. ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించిందని అన్నారు. త్వరలోనే పోడు రైతులకు పట్టాలను పంపిణీ చేసి, రైతుబంధును కూడా వారి ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు గ్రామాలలోకి వచ్చి, ఎవరికి వారు ఉచిత హామీలు ఇస్తారని, వాటిని నమ్మద్దని అన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అనంతరం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సొన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్వటే పండరిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదం శకుంతల బాయి, ఎంపీటీసీ సూర్యకాంత్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బత్తుల అశోక్, నాయకులు కదం సూర్యకాంత్, విలాస్, ఈశ్వర్, వెంకటేష్ పాల్గొన్నారు.

పారిశ్రామిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ద వేడుకలు

నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. పరిశ్రమల శాఖ జిల్లా అధికారి జీవీ నర్సింహరెడ్డి తెలంగాణా పారిశ్రామిక విధానం, టీ ఎస్ఐపాస్, టీ ప్రైడ్ స్కీం టీ ఐడియా స్కీం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ విధానాలను వివరించారు. నిర్మల్ జిల్లాలో తెలంగాణ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ పారిశ్రామిక అభివృద్ధి పారిశ్రామిక వేత్తలు, దళితబంధు లబ్ధిదారులు ఈ కార్యక్రమం గురించి తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత పరిశ్రమలు ఎంతో వేగం గా అభివృద్ధి చెందాయని అన్నారు. బయాలాజికల్ పార్కులు, ఫార్మా కంపెనీలు, ఐటీ పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ఎక్కువగా అభివృద్ధి చెందాయని అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు కరెంట్ కోతల వల్ల పరిశ్రమలు నత్తనడకన సాగేవని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా జరిగి పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా



పరిశ్రమలకు అవసరమయ్యే నీళ్లు అందించ బడుతున్నాయని అన్నారు. టీఎస్ ఐపాస్, టీ ప్రైడ్ పథకం ద్వారా లబ్ధి పొందారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, జెడ్పీసీఈఓ సుధీర్, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, డీఆర్డీఓ విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీలో వైద్యులను నియమించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్‌లోని సూపర్ స్పెషాలిటీలో వైద్యులు లేక రోగులు అవస్థలు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డాక్టర్లను నియమించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం జన సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను పర్యవేక్షించి అక్కడ ఉన్న రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రూ.వందల కోట్ల వెచ్చించి, నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీని కట్టించారని అన్నారు. అత్యున్నత వైద్య సేవల కోసం ఆపద సమయంలో వందల కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి రావడంతో 2014 లోనే నరేంద్ర మోడీ ఆదిలాబాద్ జిల్లాకు సూపర్ స్పెషాలిటీని మంజూరు చేశారని గుర్తు చేశారు. 2017లో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను కలిపి నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉండగా 2020 వరకు కూడా పూర్తి కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో గత సంవత్సరం నిర్మాణ పనులు వైద్య పరికరాల అమరికలు పూర్తయ్యయన్నారు. డాక్టర్లను నియమించి ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందన్నారు. గత సంవత్సరం ఎమ్మెల్యే జోగు రామన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని పిలిచి హుటాహుటిన ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆస్పత్రిలో కనీసం వార్డుబాయిలో కాంపౌండర్లు కూడా లేకుండా ఆస్పత్రిని ప్రారంభించడం ఏమిటని బీజేపీ నాయకులు ప్రశ్నిస్తే వారిని గృహనిర్బంధం చేసి మరి ప్రారంభించారని గుర్తు చేశారు. సదుపాయాలు ఉన్న డాక్టర్ల కొరతతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభాసు పాలవుతుందన్నారు. కేవలం జ్వరానికి జలుబుకు మాత్రమే ఇక్కడ చికిత్స లభిస్తుందన్నారు. వివిధ విభాగాలకు చెందిన డాక్టర్ల కొరత డాక్టర్ల నియామకం జరుగాగ అన్నీ కూడా నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. కమిషన్లకు అలవాటు పడిన ఎమ్మెల్యే జోగు రామన్న సెక్యూరిటీ గార్డులను మాత్రం వెంట వెంటనే నియమించేసుకున్నారని అన్నారు. ఎందుకంటే ఒక సెక్యూరిటీ గార్డ్ నియమకానికి రెండు లక్షల వరకు కమిషన్ వ వస్తుందని ఆరోపించారు. వెంటనే డాక్టర్లను మిగతా నిపుణులను టెక్నికల్ అసిస్టెంట్లను నియమించి ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆదినాథ్, ఆకుల ప్రవీణ్, దినేశ్ మటోలియ, రఘు పతి, మయూరిచంద్ర, జోగు రవి, వేదవ్యాస్ చిరుకూరి జ్యోతిరెడ్డి, సంతోష్, రాజేశ్, మహేందర్, నాగేష్ రెడ్డి, భీమ్‌సేన్‌రెడ్డి, విఠల్, ముకుంద్ సూర్య కిరణ్, విజయ, రాకేష్, స్వామి రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు మంగళవారం టీపీసీసీ కార్యదర్శి గండ్రత్ సుజాత మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పట్టణంలో వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 122 రోజుల పాటు ధర్నా చేస్తున్న కూడా ప్రభుత్వం పట్టించుకొకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఎటువంటి షరతులు లేకుండా ప్రతి వికలాంగునికి పింఛన్ ఇవ్వాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జీఓ 30ని వెంటనే అమలు చేయాలని అన్నారు. వారి డిమాండ్ల కోసం ధర్నా చేస్తున్న వికలాంగులకు మద్దతు ఇచ్చి మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మీ డిమాండ్లను మా సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఫైసల్ అహ్మద్, మూర్తుజ, జ్యోతి, సయ్యద్ సాజిద్, కాంగ్రెస్ పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ వసీం, కన్య ప్రభాకర్ రెడ్డి, రాసం కిష్టు పాల్గొన్నారు.



వర్షాకాల వ్యాధులపై అవగాహన



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని కొత్తపల్లి సబ్‌సెంటర్ పరిధిలోని ఆశకార్యకర్తలకు వర్షాకాలం వ్యాధులపై సూపర్‌వైజర్ చరణ్‌దాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆశ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని వివిధ రోగుల గర్భిణుల రికార్డు రిజిస్టర్లు పూర్తిగా ఉండాలని, వర్షాకాలంలో వ్యాపించే వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు. సమావేశంలో ఏఎస్ఎంలు జాదవ్ శ్యామక, కవిత, హెల్త్ అసిస్టెంట్ జవహర్ లాల్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ప్రకాష్ అంబేద్కర్‌ను కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

అంబేద్కర్ మనవడు అడ్వొకేట్ ప్రకాష్ అంబేద్కర్‌ను ఎమ్మెల్యే జోగు రామన్న మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని రామ్ లీలా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ప్రకాష్ అంబేద్కర్‌ను టీటీడీసీ గెస్ట్ హౌస్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన్ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంజూమ్‌బాయి, దళిత సంఘాల నాయకులు దుర్గం శేఖర్, ఆనంద్, సందీప్ దండగే, బాల శంకర్ కృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాసంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి..

జిల్లా కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నిర్వహించే భారీ ఆత్మగౌరవ సభలో పాల్గొనేందుకు వచ్చిన తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారిని ఎమ్మెల్యే జోగు రామన్న తన నివాసానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, ఎమ్మెల్యే సతీమణి జోగు రమ, డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, రంగినేని శ్రీనివాసరావు, మధుసూదనచారిని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. వారితోపాటు ఎంపీపీ గండ్రత్ రమేష్, రాజన్న, రాము, అశోక్ ఖయ్యూం ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే రేఖా నాయక్ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు అని ప్రజలకు ఎప్పుడు ఏం అవసరం ఉందో తెలిసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-ఉట్నూర్

మేకలు మేపేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన మండలంలో తాండ్ర గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన జాటు రమేష్(17) ప్రమాదవశత్తు బావిలో పడి మృతి చెందాడు. గాజీరాంకు ఐదుగురు సంతానం, వ్యవసాయం చేసుకుంటు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పెద్ద కుమారుడు జాటు రమేష్ మేకలు మేపడానికి వెళతాడు. రోజులాగే సోమవారం మేకలు మేపడానికి వెళ్లి ఎండ వేడికి చెట్టు కింద మేకల మందతో కాసేపు సేద తీర్చుకున్నాడు. అనంతరం సమీప బావి దగ్గరకు నీళ్లు తాగడానికి వెళ్లాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయి మృతి చెందాడు. సాయింత్రం మేకలు ఇంటికి వచ్చిన రమేష్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కలు గాలిస్తూ భావి దగ్గరకు పోయే సరికి బావిలో మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంలో మంగళవారం మృతదేహాన్ని తీసి పంచనామ నిర్వహించారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై దిలీప్ పేర్కొన్నారు.

నవతెలంగాణ
www.navatelangana.com

స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌కు ఎంపిక

నవతెలంగాణ-దిలావర్‌పూర్

2022-23 స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి ఒక ఆలోచన ఎంపికైనట్లు డీఈఓ రవీందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి వినోద్ పేర్కొన్నారు. కేజీబీవీ దిలావర్‌పూర్ పాఠశాలకు ఈ స్థానం దక్కిందని తెలిపారు. అందులో ఎం.హారిక, హరిచందన, సాయిపూజ, మనుషుల ఆలోచన ఎక్స్‌పార్డ్ మెడిసిన్స్ ఇండికేటర్ ఎంపికైనట్లు ఎస్ఓ అపర్ణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో మొత్తం 70 మంది విద్యార్థులు ఎంపికవగా అందులో జిల్లా నుంచి ఒక స్థానం దక్కించుకుంది. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో జరిగే ఫైనల్స్ హైదరాబాద్‌లో జరగనున్నాయని తెలియజేశారు. దానికొరకు మెంటర్స్ సహాయంతో ప్రాజెక్టుల రూపకల్పన చేస్తారని అన్నారు. అక్కడే తుది పోటీలు నిర్వహిస్తారని, ఎంపికైన విద్యార్థులను జెండర్ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఎస్ఓ అపర్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

గాలివాన బీభత్సం

నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండలంలోని పలు చోట్ల గాలి బీభత్సంతో భారీ వర్షం కురిసింది. మంగళవారం కురిసిన భారీ గాలివానతో ధాబా(బి) గ్రామంలో కరెంటు తీగలు స్తంబాలు పడి పోయాయి. గ్రామానికి చెందిన మెస్రం రాజు, సోయం అమృత్‌రావ్ అనే బాధితుల ఇంటిపై ఉన్న 14 రేకులు గాలి దుమారంతో ఎగిరిపోయాయి. దీంతో వర్షపు నీరు ఇంట్లో ప్రవేశించిందని బాధితులు తెలిపారు. అధికారులు సర్వే చేసి సమస్యలను పరిష్కరించి బాధితులకు ఆదుకోవాలని గ్రామ ఆదివాసీ యువ నాయకులు జంగు అన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

- ఉప రవాణా కమిషనర్ పుప్పాల శ్రీనివాస్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రోడ్డు భద్రత నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపరవాణా కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విద్యా సంస్థల బస్సు డ్రైవర్లు, కరస్పాండెంట్లు, యాజమాన్యాలకు రిఫ్రెషర్ శిక్షణ పేరిట కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత నియమ, నిబంధనలు, వాహనాల ఫిట్‌నెస్, స్కూల్ పిల్లల పట్ల తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలు, తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రమాదరహిత జిల్లాగా మార్చేందుకు పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు అలరించాయి. అనంతరం ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రవాణాశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను డీఈఓ ప్రణీత, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

చెరువుల పండుగ ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలని ఎంపీడీఓ అరుణ అన్నారు. మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మావల మండల కేంద్రంలోని మావల చిన్న చెరువును తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్ పరిశీలించారు. అనంతరం మావల రత్న గార్డెన్‌లో సమావేశం నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలితంగానే సామాన్యుల సాధికారత

- బీజేపీపై విరుచుకుపడ్డ ప్రకాష్ అంబేద్కర్
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం వర్గాలు ఏకతాటి పైకి రావాలని పిలుపు



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే సామాన్యుల సాధికారత సాధ్యమవుతుందని అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక రామ్‌లీలా మైదానంలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు ప్రకాష్ అంబేద్కర్ హాజరయ్యారు. వంచిత్ బహుజన్ అగాడి పార్టీని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాగా నామకరణం చేశారు. అంతకుముందు గుస్సాడీ నృత్యాల నడుమ ఆయనకు ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ప్రకాష్ అంబేద్కర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలోని ఒక 119 నియోజకవర్గాల్లో, పార్లమెంటరీ స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్యేశంతోనే ఆనాడు దేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ అందించారని గుర్తు చేశారు. ఆయన కృషివల్లనే నేడు అట్టడుగు వర్గాలకు సైతం న్యాయం జరుగుతోందని వివరించారు. దేశంలో ఆదివాసులపై అత్యాచారాలు, దురాక్రమణలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. కేంద్రం ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తోందని, ఈడీ, సీబీఐలను పెట్టి వేధిస్తోందని మండిపడ్డారు. బీజేపీకి ఓటు ద్వారా సమాధానం చెప్పాలని సూచించారు. తాము ఎవరికి తలవంచబోమని తాము పూలే, అంబేద్కర్ వారసులమని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం వర్గాల ప్రజలు ఏకతాటిపైకి రావాలని పేర్కొన్నారు. అంబేద్కర్ కన్న కలల రాజ్యస్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మోదీ, అమిత్‌షాలకు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. సోనియా గాంధీ మల్లికార్జున్‌లను ఈడీ ఎందుకు పిలిచిందని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలపై బీజేపీ దమన కాండ వహిస్తుందని అన్నారు. సెక్యులర్ పార్టీలతో కలిసి పోటీ చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కేంద్రంలోని డా.బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని సైతం మార్చేందుకు కుట్ర చేస్తోందని దాన్ని తిప్ప కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు సందీప్ దాండిగే, జిల్లా ఉపాధ్యక్షులు, సభ నిర్వాహకులు నాక్సేస్ మాన్‌కార్, బోర్లాకుంటా దీపక్, అల్లారి భూమన్న, ప్రశాంత్, ప్రజ్ఞకుమార్, సొగల సుదర్శన్, అనిల్ సవ్వడే, రవి జబాడే, దయానంద్ కాంబ్లె, శ్రీకాంత్, దుర్వా నగేష్, సూరజ్ కాంబ్లె, రాహుల్ జాందడే, మాధస్తూ మహేందర్, కావేటి మోహన్, రగునాథ్ ఆడే, అజయ్, శోభబాయి తుళజాపురే, వర్ష కాంబ్లె, దుర్గం శేఖర్, అంబేద్కర్ అభిమాన కమిటీ, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక భుక్తాపూర్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయం బీడీఎన్టి హాల్‌లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభించారు. స్వయం ఉపాధికి, పారిశ్రామవేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను, జిల్లా ప్రగతినివేదికను పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ పద్మ భూషణ్ రాజు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పరిశ్రమలు స్థాపించి, ఉపాధి పొందాలని అన్నారు. గత 9 సంవత్సరాలలో జిల్లా స్వయం ఉపాధి పారిశ్రామిక రంగంలో ప్రగతి సాధించిందని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక విధానం, టీఎస్ఐపాస్, టిఐడియా, టిప్రైడ్ పథకాల ద్వారా అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన, నిర్ణిత సమయంలో పారిశ్రామిక అనుమతుల మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో టిఎస్ ఐపాస్ కింద రూ.97.63 కోట్లతో 271 యూనిట్ల స్థాపనకు అనుమతులు మంజూరు ఇవ్వడంతో 1954 మందికి ఉపాధి కల్పించామని అన్నారు. వివిధ పరిశ్రమల స్థాపనకు టిఎస్ ఐడియా కింద 514 దరఖాస్తులకు రూ.65.85 కోట్ల రాయితీని, టిప్రైడ్ కింద షెడ్యూల్డు కులాలు, తెగలు, దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి 460 యూనిట్లకు రూ.30.9 కోట్ల రాయితీని మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం సరళీకృత విధానాలతో ఐటీ రంగం పురోగతి సాధించిందని అన్నారు. వివిధ పరిశ్రమల స్థాపనతో యువతకు కొత్తగా రాష్ట్రంలో 24 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అంతకుముందు వివిధ పరిశ్రమల ఉత్పత్తుల ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ రాయితీ వలన కలిగిన లాభాలు, వారి విజయాల తీరును వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురికి మెమొంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శంకర్, ఎల్‌డీఎం భాస్కర్ ప్రసాద్, విజయ డెయిరీ డీడీ మధుసూదన్, ఈడీఎం బండి రవి, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

కౌటాల : మండలంలోని శీర్షా ముత్తంపేట గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు జాలోత్ మనోహర్ మంగళవారం ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల యజమానులు కాలం చెల్లిన మందులు అమ్మకూడదని సూచించారు. మోతాదుకు మించి రైతులకు ఎరువులు ఇవ్వకూడదని, వారికి అవగాహన కల్పించి మందులు అందించాలని సూచించారు. అధిక ధరలకు మందులు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని దుకాణ గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించాడు. అనంతరం దుకాణంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్ ఉన్నారు.



ఉట్ సారంగపల్లి అంగన్వాడీ కేంద్రంలో దశాబ్ది వేడుకలు

బెజ్జూర్ : మండలంలోని ఉట్ సారంగపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు పౌష్టికాహారం కిట్లు, సీమంతం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఓంప్రకాష్, డీబ్ల్యూటీ విజయలక్ష్మి, ఎంపీటీ రమేష్‌రెడ్డి, ఏపీఓ చంద్రయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు బశరత్‌ఖాన్, సూపర్వైజర్ కరుణ, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్ : జిల్లాలో జూన్ 12 నుండి ప్రారంభమయ్యే సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో రాజేశ్వర్ తెలిపారు. కలెక్టర్ సమావేశ మందిరంలో రెవెన్యూ, వైద్యం, పోలీస్, ఎలక్ట్రిసిటీ, కమ్యూనికేషన్, పోస్టల్ తదితర లైన్ డిపార్ట్ మెంట్ల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఫెయిలైన, గైర్హాజరైన, ఇంప్రూవ్‌మెంట్ విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కల్గకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 8 పరీక్షా కేంద్రాల్లో ఉదయం ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించాలని, పరీక్షకు గంట ముందు పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. ఇంటర్ బోర్డు నియమావళికి లోబడి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1284, 113 ఒకేషనల్ మొత్తం 1397 విద్యార్థులు కాగా, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 623, 118 ఒకేషనల్ మొత్తం 738 విద్యార్థులు పరీక్ష రాయనున్నారన్నారు. సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు నైతం శంకర్, తిరుపతి పాల్గొన్నారు.



జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి

- కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

జిల్లాలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఎస్పీఎం క్లబ్‌లో పారిశ్రామిక ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. దీనికి సిర్పూరు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జెడ్పీ ఛైర్మన్ కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్‌లు రాజేశం, చాహత్ బాజ్‌పేయి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెట్టుబడి రాయితీ, అమ్మకపు పన్ను, విద్యుత్ వాడకం ఛార్జీలు, పారిశ్రామిక భూమి కొనుగోలు, రాయితీలు, ఉద్యోగాల నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహకాలలాంటి ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్నపరిశ్రమల ద్వారా కూడా రైతులకు, కార్మికులకు మేలు జరుగుతోందన్నారు. టీ ప్రైడ్, టీఎస్ ఐ పాస్‌ల ద్వారా పలు పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. అనంతరం ఐటీ, ఈసీ విభాగంలో మీ సేవ ద్వారా అధిక లావాదేవీలు నిర్వహించిన నిర్వాహకులకు ధ్రువపత్రాలు అందించారు. వివిధ పరిశ్రమలలో పని చేసే ఉత్తమ కార్మికులను సన్మానించారు. తెలంగాణ సాంస్కృత సారధి కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి రఘు, జిల్లా ఈడీఎం మేనేజర్ గౌతం కుమార్, ఎస్పీఎం ఉపాధ్యక్షులు మిశ్ర, మున్సిపల్ ఛైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ ఛైర్మన్ గిరీష్‌కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాసం శ్రీనివాస్, రైస్ మిల్లర్ల అసోషియేషన్ అధ్యక్షులు చిలువేరు సత్యనారాయణ, ఎస్పీఎం జీఎం గిరి, జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు, కార్మికులు పాల్గొన్నారు.



గిరిజన వితంతువుతో వివాహేతర సంబంధం
అధికారపార్టీ సర్పంచ్ కుమారుడిని చితకబాదిన గ్రామస్తులు

- అమాయక గిరిజన మహిళలను లొంగదీసుకుంటున్నాడని ఫిర్యాదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్/చింతలమానేపల్లి

కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలో ఓ సర్పంచ్ కుమారుడిని గ్రామస్తులు కట్టేసి చితకబాదిన ఘటన మంగళవారం తెల్లవారుజామును చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వితంతువుతో అక్రమ సంబంధం నెరుపుతున్నట్లుగా సమాచారం అందుకున్న గ్రామస్థులు అతన్ని ఉదయం 3గంటల సమయంలో పట్టుకొని కట్టేసి చితకబాదారు. మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడు అబ్దుల్ రషీద్ కొంతకాలంగా ఇదే గ్రామానికి చెందిన ఒక గిరిజన వితంతువుతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. దీన్ని గమనించిన గ్రామస్థులు మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో రషీద్ మహిళ ఇంటి నుండి బయటకు వస్తుండగా పట్టుకొని చేతులు కట్టేసి మరీ చితకబాదారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి అబ్దుల్ రషీద్‌తో పాటు మహిళను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.





పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

ఈ ఘటనపై గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ కుమారుడు అధికారాన్ని అడ్డంపెట్టుకొని తరచుగా తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. ఒంటరి మహిళల ఇళ్లకు వెళ్లి తన మాట వినకపోతే ప్రభుత్వపరంగా వచ్చే రైతుబంధు, పెన్షన్ లాంటి పథకాలను నిలిపివేస్తానని తరచుగా బెదిరిస్తూ లొంగదీసుకుంటున్నాడని పేర్కొన్నారు. ఇదే క్రమంలో మంగళవారం తెల్లవారుజామున ఒక మహిళ ఇంట్లోనుండి బయటకు వచ్చిన రషీద్ తమను చూసి పారిపోతుండగా పట్టుకొనేందుకు ప్రయత్నించగా గిరిజనులమైన తమను కులం పేరుతో దూషించాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు సర్పంచ్ కుమారుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : సిడాం గణపతి, ఆదివాసీ సంఘం నాయకులు

గిరిజనుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న అబ్దుల్ రషీద్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆదివాసీ సంఘం నాయకులు, మాజీ జెడ్పీ చైర్మన్ సిడాం గణపతి డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం సర్పంచ్ కుమారునిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అమాయక గిరిజన మహిళల జీవితాలతో ఆటలాడుకోవడమే కాకుండా ఆదివాసులను బెదిరిస్తున్నాడని అన్నారు. మంగళవారం జరిగిన ఘటనలో కూడా గ్రామస్థులను కులం పేరుతో దూషించాడని, అతనిపై అట్రాసిటీ కేసు నమోదు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

కౌలుదారులను రైతులుగా గుర్తించాలి

- రైతు స్వరాజ్య వేదిక
- ప్రభుత్వం 2011 చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బాశెట్టి మాదవరావు భవనంలో ప్రజావేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు విస్సా కిరణ్‌కుమార్, బి.కొండల్, కౌలు రైతులు హజరయ్యారు. ఈ ప్రజావేదికలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, రాష్ట్ర కమిటీ సభ్యులకు, రైతు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని అందుకోసమే కౌలు రైతులు తమ సమస్యలను తామే ఒక వేదికపైకి వచ్చి వివరించే విధంగా ప్రత్యేకమైన బహిరంగ విచారణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా నాయకులు సంగెపు బొర్రన్న కార్యక్రమానికి అధ్యక్షత వహించగా మరో రాష్ట్ర కమిటీ సభ్యులు హర్ష కౌలు రైతులను మాట్లాడించారు. వివిధ మండలాల నుంచి 10 మంది కౌలు రైతులు వారి పరిస్థితిని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఆదివాసీ కౌలు రైతు సలాం సోమ్ జీ మాట్లాడుతూ తాను గతంలో పాలేరుగా పని చేసేవాడినని, గత కొద్ది ఏండ్లుగా స్వంతంగా వ్యవసాయం చేద్దామని కౌలుకి తీసుకున్నానని తెలిపారు. 2019లో జిల్లా కలెక్టర్, కిసాన్ మిత్ర చొరవ వలన కౌలు రైతు గుర్తింపు కార్డు లభించినట్లు తెలిపారు. దాని వలన బ్యాంకు నుండి జేఎల్‌జీ గ్రూప్‌గా రుణం వచ్చినట్లు, దానిని తిరిగి చెల్లించినట్లు తెలిపారు. విస్సా కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కౌలు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడానికి 2011 చట్టం ఉన్నా దానిని అమలు చేయడం లేదని ఆరోపించారు. ఆ చట్టం ప్రకారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తే, వారికి బ్యాంకు రుణాలు, పంట బీమా, పంట నష్ట పరిహారం, పంట అమ్ముకోవడానికి వెసులుబాటు కలుగుతాయని వివరించారు. దీని కోసం అందరూ సమిష్టిగా పోరాడాలని సూచించారు. రాష్ట్రంలో కౌలు రైతులు అధికంగా ఉన్నట్లు తమ అధ్యయనం తెలిపిందని అన్నారు. వారికి న్యాయం చేయడం ప్రభుత్వ కర్తవ్యమని తెలియజేశారు. ఇప్పటి వరకు వచ్చిన పోరాటాలు, కోర్టు కేసులు, ఒత్తిడి వలన 2023 మార్చి నెలలో మొట్టమొదటి సారి సీఎం కేసీఆర్ కౌలు రైతులను ప్రస్తావిస్తూ, భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులకు ఎకరానికి పది వేలు పంట నష్ట పరిహారం ప్రకటిస్తూ, ఈ మొత్తాన్ని కౌలు రైతుల అక్కౌంట్లలో నేరుగా వేయాలని ఆదేశించారని గుర్తు చేశారు. జిల్లా రైతు స్వరాజ్య వేదిక అధ్యక్షులు సంగెపు బొర్రన్న మాట్లాడుతూ 2011 ఆధీకృత సాగుదారుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు ఇచ్చి, విత్తన సౌలభ్యం, పంట రుణాలు, పంట నష్ట పరిహారం, రైతుబంధు, రైతుభీమాతో అన్ని ప్రభుత్వ సౌకర్యాలు కౌలు రైతులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల హక్కుల సాధన కోసం త్వరలోనే హైదరాబాద్‌లో ప్రముఖుల సమక్షంలో కౌలు రైతులతో భారీ బహిరంగ చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖాన్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి గంద్రత్ సుజాత, బీఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ ఆర్.రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండి దత్తాత్రి, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగరావు పాల్గొన్నారు.



గని విస్తరణ పేరిట జలాశయం పూడ్చివేత



నవతెలంగాణ-రెబ్బెన

జిల్లాలో నీటి వనరు మళ్లింపు పేరిట ఏకంగా జలాశయాన్నే పూడ్చేస్తున్నారు. ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి మండలాల సరిహద్దులో వట్టివాగు జలాశయాన్ని 1998లో రూ.120 కోట్లతో పూర్తి చేశారు. 2టీఎంసీల సామర్థ్యంతో 25వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. శిథిల కాలువలు, దెబ్బతిన్న తూములు, అడుగడుగునా లీకేజీల కారణంగా 2వేల ఎకరాలకే నీరందుతోంది. రైతులే ఏటా కాలువల్లో పూడిక తీసుకుంటూ పంటలను తడుపుకుంటున్నారు. ప్రాజెక్టును ఆనుకునే 1,217 హెక్టార్లలో కైరిగూర ఉపరితల(ఓపెన్ కాస్ట్) గని ఉంది. ప్రస్తుతం ఈ గనిని 450 హెక్టార్ల మేర విస్తరిస్తున్నారు. ఇందుకోసం తిర్యాణి మండలం చెలిమెల ప్రాజెక్టు మత్తడితో పాటు మార్గ మధ్యలో అనేక వాగులను కలుపుకొని వచ్చే నదిని మళ్లిస్తున్నారు. ఇందుకు రూ.8కోట్లు కేటాయించారు. జలాశయానికి ప్రధాన నీటి వనరు అయిన ఈ నదిని 2006లోనే ఒకసారి మళ్లించారు. తాజాగా మరోసారి మళ్లింపు పనులు చేపట్టారు. 20హెక్టార్ల మేర పనులకు అనుమతులు ఇచ్చామని నీటిపారుదల అధికారులు అంటున్నా, దాదాపు 60హెక్టార్ల స్థలంలో మట్టి వేసే పనులు సాగుతున్నాయి. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే జలాశయంలోనే మట్టి వేసి చదును చేస్తున్నారు. గని పక్కనే ఉన్న కొండల నుంచి తెచ్చిన మట్టితో భారీ యంత్రాల సాయంతో పూడ్చి వేస్తున్నారు. ఇప్పటికే జలాశయం చుట్టూ భారీగా బొగ్గు వ్యర్థాలను డంప్ చేయడంతో చాలా వరకు పూడిక నిండింది. ఈ విషయమై నీటి పారుదల శాఖ డీఈ దామోదర్‌ను వివరణ కోరగా, నది మళ్లింపునకు ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారని తెలిపారు. జలాశయంలో 20హెక్టార్ల మేర పూడ్చివేసినందుకు మరోచోట సింగరేణి సంస్థ 20 హెక్టార్ల వరకు స్థలం ఇవ్వనుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్‌ను సంప్రదించగా, గని విస్తరణలో భాగంగా వట్టివాగు జలాశయం నీరు రాకుండా కట్ట ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం 20హెక్టార్లలోనే పనులు చేస్తున్నామన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

ప్రపంచ మహమ్మారి ఎయిడ్స్, హెచ్ఐవిపై అవగాహన కలిగి ఉండాలని శ్రీసాయి మహిళా మండలి మేనేజర్ ఈర్ల సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జైభీమ్ నగర్ కాలనీలో శ్రీసాయి మహిళా మండలి ఆధ్వర్యంలో హెచ్ఐవిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్‌కు ఇప్పటి వరకు సరియైన వ్యాక్సిన్ లేదని, దీన్ని నియంత్రించాలంటే ఇతరుల పట్ల దూరంగా ఉండడమే సరైన మార్గమని తెలిపారు. నిరక్షరాస్యులైన వారికి వ్యాధి పట్ల అవగాహన కల్పించడమే ముఖ్యమన్నారు. కార్యక్రమం మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖిజర్ హుస్సేన్, వార్డు సభ్యులు మౌల్కర్ సంతోష్, ఇప్పత్ హుస్సేన్, రాజేశ్వర్, ఎంఈ అనికేత్, జీఎన్ఎమ్ కవిత, ఎన్జీవో కార్యకర్తలు ఇప్ప భాగ్య, సుమలత, ప్రగతి, నాగమణి, ఆశా కార్యకర్త కవిత పాల్గొన్నారు.

కుల వృత్తుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మాజీ స్పీకర్ మధుసూదనాచారి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కుల వృత్తుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో విశ్వబ్రాహ్మణులకు గతంలో ఎన్నడూ దక్కని గుర్తింపు లభించిందని తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూధనాచారి అన్నారు. పట్టణంలోని గాయత్రి గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించిన విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ ఆత్మ గౌరవ బహిరంగ సభలో ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన అంశాలపై సంఘం నాయకులు విస్తృతంగా చర్చించారు. కుల బాంధవుల సమక్షంలో అతిథులు ప్రసంగించారు. ఈ మేరకు మాజీ స్పీకర్ మధుసూధనాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఒక శక్తిగా కనబడేలా అపురూప వేదికను సిద్ధం చేసిన సంఘం నాయకులకు అభినందనలు తెలియచేశారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై గతంలో లోతైన అధ్యయనం చేసి, కుల వృత్తుల సంరక్షణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథాన దూసుకెలుతుందని, తనను మొదటి స్పీకర్‌గా నియమించి విశ్వ బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా సంఘం కొరకు దాదాపు రెండు వందల కోట్ల విలువైన అయిదెకరాల స్థలాన్ని కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. విశ్వకర్మలు ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలని అన్నారు. నూతనంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ఆయా వృత్తుల్లో రాణించాలని సూచించారు. అదేవిధంగా



ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని, బీసీలలో అత్యంత వెనకబడిన కులాలను గుర్తించి, ఎంబీసీ జాబితాలో చేర్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విశ్వకర్మలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. విశ్వకర్మ, విశ్వ బ్రహ్మనులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా యువత నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని అన్నారు. ఆ దిశగా సత్వర చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్‌చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు లాలుకోట వెంకటాచారి, రాష్ట్ర కోశాధికారి రాగిఫణీ రవింద్రచారి, రాష్ట్ర సీనియర్ నాయకుడు చంద్రమౌళి, జిల్లా అధ్యక్షులు సామాన్‌పెల్లి నర్సిములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల స్వామి జిల్లా కోశాధికారి కొత్తపల్లి దశరథ్, పడకంటి అజయ్ కుమార్ రాష్ట్ర వెవా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పడకంటి కిష్టయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సామాన్ పెల్లి విట్టల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కట్ట లక్ష్మణచారీ, రాష్ట్ర యువజన ఉపధ్యక్షులు కనపర్తి రవి, జిల్లా యువజన అధ్యక్షులు పడకంటి సూర్యకాంత్, పట్టణ అధ్యక్షులు పోలోజు హనుమాన్లు, ప్రధాన కార్యదర్శి ఏవీఎస్, కోశాధికారి శ్రీనివాస్, పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



నవతెలంగాణ-ఉట్నూర్

అనారోగ్యంతో తండ్రి మృతి చెందడంతో తండ్రి చితికి తనయ దహన సంస్కారాలు నిర్వహించిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని పాత ఉట్నూర్‌కు చెందిన డోలి లక్ష్మిపతి (45) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. మృతుడికి భార్య సునీత, కూతురు ఉమామహేశ్వరి ఉంది. కుమారుడు లేకపోవడంతో మంగళవారం నిర్వహించిన దహన సంస్కారాలు రోదిస్తూ మృతుడు కూతురు ఉమామహేశ్వరీ చేయడం అందరిని మనస్సును కలిచివేసింది. నిరుపేద కుటుంబమైన వీరికి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.